GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
MEDIA
మెయిన్ : శుక్రవారం- జనవరి 02-2026 పేజీలు : 3



## న్యూ ఇయర్ కిక్కే కిక్కు

- ఆరు రోజుల్లో రూ.1,350 కోట్లతాగేశారు
- మూడ్రోజుల్లో రూ.వెయ్యి కోట్ల విక్రయం

మిగతా 3లో

# ఇంటర్నేషనల్ స్కూళ్లు పెట్టేద్దాం

-కాలేజీల యాజమాన్యాల యోచన

-ఒక్కసారి చేరితే 10 ఏళ్లు ఉంటారన్న భావన



**టి మీడియా, జనవరి 1 , హైదరాబాద్ బ్యూరో:** హైదరాబాద్‌లో ఇప్పటివరకు జూనియర్, ఇంజినీరింగ్, ఇతర కాలేజీలను నడుపుతున్న యాజమాన్యాలు ఇంటర్నేషనల్ స్కూళ్ల ఏర్పాటుపై ద ృష్టిపెట్టాయి. కొన్ని కళాశాలల మేనేజ్?మెంట్లు ఇప్పటికే నడుపుతున్న వాటిని కొనసాగిస్తూ పాఠశాలలను ఏర్పాటుచేయాలని భావిస్తుండగా మరికొన్ని వాటిని మూసివేసి సీబీఎస్ఈ లాంటి బోర్డులకు అనుబంధ పాఠశాలలను నెలకొల్పేందుకు సన్నద్ధమవుతున్నాయి. మంచి భవనాలు, విశాలమైన క్రీడా మైదానం, చూడగానే ఆకట్టుకునే రీతిలో పాఠశాలను ఏర్పాటు చేసినట్లయితే తల్లిదండ్రులు తమ పిల్లల్ని చేర్పించేందుకు ఆసక్తి చూపుతారని భావిస్తున్నాయి. వచ్చే అకాడమిక్ ఇయర్?(2026-27) నుంచి కొన్ని ఇంటర్? కాలేజీల యాజమాన్యాలు నగరంలో స్కూళ్లను ప్రారంభించేందుకు రంగం సిద్ధం చేశాయి.

### ఒక్కసారి చేరితే పదేళ్లు ఉంటారనే భావన

జూనియర్, ఇంజినీరింగ్, ఇతర వ ృత్తి విద్యా కళాశాలలకు ఏటా వివిధ బోర్డులు, ఏఐసీటీఈ(ఆల్? ఇండియా కౌన్సిల్? ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్) ఇతర నియంత్రణ సంస్థల నుంచి అనుమతులు పొందాల్సి ఉంటుంది. వ ృత్తి విద్యా కళాశాలలు ఆయా యూనివర్సిటీల నుంచి అనుబంధ గుర్తింపు(అఫిలియేషన్) కూడా తీసుకోవాలి. ఆయ బ్రాంచ్?లలో సీట్లు పెంచుకోవాలన్నా, కొత్త కోర్సులను తెచ్చుకోవాలన్నా విద్యాశాఖ ఆమోదమూ తప్పనిసరిగా పొందాలి.అదే పాఠశాలలైతే ఒకసారి అనుమతి తీసుకున్నట్లయితే 10 ఏళ్లపాటు ఏ సమస్యలూ ఉండవు. దానికితోడు ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో ఎలాంటి సంబంధమూ లేదు. పెద్ద పెద్ద ల్యాబ్‌లూ, వాటి ఆధునికీకరణ లాంటివీ ఉండవు. అంతేకాదు ఏటా ఫీజు పెంచుకోవచ్చు. విద్యార్థులు నర్సరీ లేదా ఒకటో తరగతిలో చేరితే 10 ఏళ్లపాటు ఆ పాఠశాలలోనే ఉంటారు. అందుకే ఇప్పుడు జూనియర్, ఇంజినీరింగ్ విద్యాసంస్థలను నడుపుతున్న మేనేజ్?మెంట్?లు ఇంటర్నేషనల్, వరల్డ్ తదితర పేర్లతో పాఠశాలలను నెలకొల్పేందుకు ఆసక్తి చూపుతున్నాయి.

### జీహెచ్?ఎంసీ పరిధిలో పెద్ద ఎత్తున పాఠశాలలు

ఇంటర్మీడియట్?కు సంబంధించి రాజస్థాన్‌లోని కోటాకు చెందిన ఓ ప్రముఖ బ్రాండ్ పేరిట హైదరాబాద్ నగరానికి చెందిన వారు ప్రస్తుత విద్యా సంవత్సరం వరకు జూనియర్ కళాశాలలను నడిపించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి కొత్తగా ఇంటర్నేషనల్ స్కూళ్లను జీహెచ్ఎంసీ పరిధిలో పెద్దఎత్తున ప్రారంభిస్తున్నట్లుగా ఇటీవల ప్రకటించారు. ప్రస్తుత విద్యా సంవత్సరం వరకు మూడు జూనియర్ కళాశాలలను నడిపిన ఓ సంస్థ వచ్చే ఏడాది నుంచి హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో రెండు సీబీఎస్ఈ, మూడు రాష్ట్ర బోర్డు అనుబంధ పాఠశాలలను ప్రారంభించాలని నిర?యించింది.

### కళాశాల స్థానంలో ఇంటర్నేషనల్ స్కూల్



హైదరాబాద్, నగర శివారులో ఓ ప్రముఖ విద్యాసంస్థకు రెండు ఇంజినీరింగ్ కాలేజీలున్నాయి. రెండు దశాబ్దాలకు పైగా కళాశాలలను నడుపుతున్న ఆ యాజమాన్యం హైదరాబాద్‌లోని ఓ ఇంజినీరింగ్ కళాశాలను మూసివేసి దాని స్థానంలో ఇంటర్నేషనల్ స్కూల్?ను ప్రారంభించాలని ప్రాథమికంగా నిర?యించింది. ఒకప్పుడు ప్రధాన నగరాలకే పరిమితమైన ఇంటర్నేషనల్ పాఠశాలలు క్రమంగా విస్తరిస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా వాటిలో చేర్పించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. హైదరాబాద్? లాంటి నగరాల్లో వీటింగ్ చాలా డిమాండ్ ఉంది. ఈ రోజుల్లో పిల్లల చదువుల కోసం ఎంత ఖర్చు చేసేందుకైనా పేరెంట్స్ వెనకాడటం లేదు. పిల్లలను ఐసీఎస్?ఈ, సీబీఎస్?ఈ సిలబస్?లలో చదివించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపిస్తున్నారు. అన్ని హంగులతో కూడిన ఇంటర్నేషనల్ స్కూళ్లను ఏర్పాటు చేసేందుకు ఆయా కళాశాలల యాజమాన్యాలు ఏర్పాట్లు చేస్తున్నాయి.

## రూ.85 వేల కోట్లకు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు



- నీటిపారుదల శాఖ తాజా అంచనా

**టి మీడియా, జనవరి 1 , మహబూబ్?నగర్ :** ఉమ్మడి మహబూబ్?నగర్? జిల్లాలోని పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం తాజా అంచనా ప్రకారం సుమారు రూ.85 వేల కోట్లకు చేరుతుందని నీటిపారుదల శాఖ అంచనా వేసింది. 2015లో ఈ ప్రాజెక్టును రూ.35,250 కోట్ల అంచనాతో చేపట్టారు. 2023లో సవరించిన అంచనా ప్రకారం రూ.55,086 కోట్లకు చేరింది. ఈ రెండు అంచనాల వ్యయం కూడా 2015-16 నాటి ధరల ప్రకారం లెక్కగట్టిందే. దీని ప్రకారమే ఇంతవరకు చేసిన ఖర్చు పోనూ సుమారు రూ.25 వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా ఇంకా మిగిలిన పనులకు తాజా అంచనా వర్తింపజేయడం, పాత పనులకు పెరిగిన ధరలను చెల్లించడం, డిస్ట్రిబ్యూటరీ పనులకు భూసేకరణ ఇలా అన్నీ ఖర్చులు కలిపి మొత్తం వ్యయం

మిగతా 4లో

## మరో ఎన్నికల నగారా




-ఫిబ్రవరిలో

మోగనున్న పోరు

**టి మీడియా, జనవరి 1 , హైదరాబాద్ బ్యూరో :** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఇటీవల తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు హెూరాహెూరీగా జరిగాయి. దీంతో పల్లెల్లో ఎన్నికల సందడి కొనసాగింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు ఎక్కువమంది గెలివగా.. తర్వాతి స్థానంలో బీఆర్ఎస్ మద్దతుతో పోటీ చేసిన సర్పంచ్‌లు ఉన్నారు. ఇక మూడో స్థానంలో బీజేపీ నిలిచింది. ఈ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో.. తెలంగాణలో మరో స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి రంగం సిద్ధమైంది. రాష్ట్రంలో మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతోంది.

**త్వరలో మరో ఎన్నికలు**

ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు, కొర్పొరేషన్లలో ఓటర్ల సవరణ జాబితా సిద్ధం చేయాలని ఈసీ నిర?యించింది. డిసెంబర్ 30వ తేదీ నుంచి ఓటర్ల లిస్ట్ సవరణ ప్రక్రియ ప్రారంభం కానుండగా.. వచ్చే ఏడాది జనవరి 10లోపు పూర్తి చేయనుంది. జనవరి 1న ఓటర్ల జాబితా ముసాయిదాను విడుదల చేయనున్నారు. ఈ లిస్ట్‌కు సంబంధించి ప్రజలు, రాజకీయ పార్టీల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత జనవరి 10న తుది జాబితా విడుదల చేస్తారు. దీని ఆధారంగా ఎన్నికలను నిర్వహిస్తారు. రాష్ట్రంలోని 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్లలో ఎన్నికలు జరగనున్నాయి. కరీంనగర్, మంచిర్యాల, నిజామబాబాద్, కొత్తగూడెం, మహబూబ్ నగర్, రామగుండం కార్పొరేషనన్లకు ఎన్నికలు జరగనున్నాయి.

**ఫిబ్రవరిలో ఎన్నికలు..?**

జనవరిలో ఓటర్ల జాబితా సిద్ధం కానుండగా.. ఫిబ్రవరిలో మున్సిపాలిటీ, కార్పొరేషన్ల ఎన్నికలు జరిగే అవకాముందని తెలుస్తోంది. ఇక ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను కూడా అదే నెలలో జరిపే ఛాన్స్ ఉంది. దీంతో ఫిబ్రవరిలో తెలంగాణలో మరో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం ప్రారంభం కానుంది. ఇటీవల సర్పంచ్ ఎన్నికలు ముగియగా.. కొత్త సర్పంచ్‌లు ప్రమాణస్వీకారం చేశారు.

# తెలంగాణలో పొగమంచు

- రాబోయే మూడ్రోజుల పాటే ఇదే తీరు

**టి మీడియా, జనవరి 1 , హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో కనిష' ఉష్?గ్రతలు పెరిగి చలి తీవ్రత తగ్గిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు నుంచి ఐదు డిగ్రీల మేర కనిష' ఉష్?గ్రతలు పెరిగినట్లు తెలిపింది. తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి తేమ గాలులు ప్రవేశించడం వల్ల దట్టమైన పొగమంచు కమ్మేస్తోందని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్ రావు వెల్లడించారు. రాబోయే రెండు నుంచి మూడు రోజుల పాటు చలి ప్రభావం తక్కువగా ఉంటుందన్నారు. నాలుగో రోజు నుంచి ఉత్తర గాలులు ప్రారంభమై తెలంగాణలోని ఉత్తర, మధ్య జిల్లాల్లో కనిష' ఉష్?గ్రతలు పడిపోయి చలి తీవ్రత పెరిగే అవకాశం ఉంటుదంటున్న వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్ రావుతో ఈటీవీ భారత్? ముఖాముఖి.శీతాకాలంలో సాధారణంగా భూమి రిరేడియేటింగ్ క్రియేట్? చేస్తుంటుందని, అలాగే ఇటీవల మేఘాలు లేకుండా ఉండటం, గాలిలో తేమలేకపోవడం వల్ల చలి ఎక్కువగా ఉందని వాతావరణ అధికారి శ్రీనివాస్ రావు చెప్పారు. దీనికి తోడు ఉత్తర రాష్ట్రాల నుంచి చలి ఉండటం వల్ల డిసెంబరు నెల మొత్తం చాలా తక్కువ ఉష్?గ్రతల్లో ఉండటం జరిగిందన్నారు. గత రెండు రోజుల నుంచి కూడా ఈ గాలుల ప్యాటెర్న్? మారిందన్న ఆయన ఉత్తర, ఈశాన్య దిశల నుంచి కాకుండా ప్రస్తుతం తూర్పు, ఆగ్నేయం నుంచి ఈ గాలులు ప్రవేశిస్తున్నాయని తెలిపారు.

### తీవ్ర స్థాయిలో పొగమంచు

తూర్పు, ఆగ్నేయం గాలుల వల్ల తేమ ప్రవేశించడం జరుగుతుందని, తక్కువ ఉష్?గ్రతలు ఉన్నప్పుడు ఈ తేమ ప్రవేశించడం వల్ల సాచురేషన్ అంటే వంద శాతానికి చేరుకోవడంతో ఉదయం పొగమంచు తీవ్ర స్థాయిలో ఉంటుందని వాతావరణ అధికారి తెలిపారు. ఇది భూమి నుంచి తక్కువ ఎత్తులో ఏర్పడుతుందని, తేమ వంద శాతం ఉండటం వల్ల ఉష్?గ్రతలు పెరుగుతున్నాయని తెలిపారు. మనం రాష్ట్రంలో ఈరోజు చూసినట్లయితే కనిష' ఉష్?గ్రతలు 2 నుంచి 5 డిగ్రీలు పెరిగాయని అన్నారు. ఇదే సమయంలో తేమ కూడా చేరడంతో రాష్ట్రవ్యాప్తంగా పొగమంచు కూడా ఎక్కువగా వ్యాపించిందని చెప్పారు.శంషాబాద్?లో 50 మీటర్ల ఎత్తు వరకు మంచు : ఈ పొగమంచు ప్రభావం అనేది ఎక్కువగా ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాలో ఉందన్న వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్? రావు మనం సాధారణంగా చూస్తే తేమ శాతం శీతాకాలంలో చాలా తక్కువగా ఉంటుందన్నారు.



ఈరోజు శంషాబాద్?లో 50 మీటర్ల ఎత్తు వరకు పొగమంచు కురవడం జరిగింది. ఇది తెల్లవారుజామున 3 గంటలకు ప్రారంభమై 8 గంటల వరకు కొనసాగే అవకాశం ఉంటుంది. మనకు నగర ప్రాంతాల్లో ఈ పొగమంచుకు కాలుష్యం తోడైనట్లయితే అంటే పరిశ్రమలు, వాహనాలు ఎక్కువగా తిరిగే ప్రదేశాల్లో ఆరుబయట తిరిగితే శ్వాసకోశ సంబంధమైన వ్యాధులు సంభవిస్తాయని అన్నారు. తెల్లవారు సమయాల్లో పొగమంచు కారణంగా రోడ్డుప్రమాదాలు కూడా ఎక్కువగా జరిగే ప్రమాదం ఉందని దాని కారణంగా వ ృద్ధులు, పిల్లలు బయటకు రాకపోవడమే ఉత్తమమని తెలిపారు.

మిగతా 3లో

## న్యూఇయర్ వేళ విషాదం

తెలంగాణ విద్యార్థి మృతి

**టి మీడియా, జనవరి 1 , జనగామ :** ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లిన తెలుగు విద్యార్థులుఅక్కడ ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఇటీవలే అనేకం చోటు చేసుకుంటున్నాయి. రెండు రోజుల క్రితం అమెరికాలో తెలంగాణకు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయినవిషయంతెలిసిందే. ఆ ఘటన మరవకముందే తాజాగా మరో స్టూడెంట్ మ ృతి చెందారు.కొత్త ఏడాది రోజు న

3లో



# పోరాటాలు అనివార్యం

-ఉపాధి చట్టాల మార్పు జాతీయ నేరం

సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్ సేన్

**టి మీడియా, జనవరి 1 ,విశాఖ బ్యూరో :** కేంద్రం ఉపాధి చట్టాలను మార్చి జాబ్స్ లేకుండా చేసే విబి జి ఆర్ఎఎం జి పథకం తెచ్చి పేదల జీవితాలను ధ్వంసం చేస్తోందని సిఐటియు అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ ఉదౌటించారు. లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికుల హక్కులపై దాడి చేస్తుందని మొత్తంగా ప్రజా వ్యతిరేక (యాంటీ పీపుల్ ఫేస్)తే మోడీ పాలన సాగుతుందన్నారు. విశాఖలోని ఆర్‌కెబీచ్ ఎయు కన్వెన్షన్ సెంటర్‌లో రెండో రోజు గురువారం మధ్యాహ్నం సిఐటియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావుతో కలసి మీడియా సెంటర్‌లో నిర్వహించిన ప్రెస్ కానారేన్స్‌లో తపన్‌సేన్ మాట్లాడారు. ఐదు రోజుల పాటు జరిగే అఖిల భారత మహాసభల్లో భవిష్యత్ కార్మిక, కర్షక పోరాటాల పై వివిధ రాష్ట్రాల ప్రతినిధులు చర్చిస్తున్నారన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రం మార్చడంతో ఉపాధికి గ్యారెంటీ పోయిందని, భూస్వాముల పొలాల్లో కూలీలు పనిచేస్తేనే ఈ పథకం ద్వారా డబ్బులు చెల్లిస్తామనడం ఘోరమైన విషయమన్నారు. గురువారం మహాసభ రెండో రోజున ఉపాధి హామీ చట్టం నిర్వీర్యంపై ప్రతినిధులు తీర్మానం చేస్తూ ఫిబ్రవరి 12న జనరల్ సమ్మెకు సిద్ధం అయ్యేలా ఏకగ్రీవంగా ఈ తీర్మానం ఆమోదించినట్లు తెలిపారు.

**రాష్ట్రాలపై భారం మోపిన కేంద్రం**

ఈ పథకానికి కేంద్రమే నూరు శాతం డబ్బులు ఇవ్వాల్సి ఉండగా 60 శాతం ఇస్తామనడం, 40 శాతం వాటా రాష్ట్రం భరించాలని పేర్కొనడం రాష్ట్ర ప్రభుత్వాలపై భారం మోపడమేనన్నారు. దీనివల్ల రాష్ట్రాల వద్ద డబ్బు లేకపోతే ఈ పథకం ముందుకు నడవదన్నారు. 2005 నుంచి మొన్నటివరకూ ఉపాధి పనులు చాలా జరిగాయని కేంద్రం కొత్త చర్యతో ఫెడరల్ వ్యవస్థను ధ్వంసం చేసేలా ఉన్నాయన్నారు. ప్రపంచ అసమానతల నివేదిక ప్రకారం మనదేశంలో 50 శాతం ఉన్న ప్రజల చేతిలో 10 శాతం సంపద 6 శాతం ఉండే కార్పొరేట్ల గుప్పెట్లో 50 శాతం సంపద ఉండడం చూస్తే దేశాన్ని వీరు లూటీ చేయడం చూస్తే ఆర్థిక వ్యవస్థ నిర్వహణ ఘోరంగా విఫలమైందని తెలుస్తుందన్నారు. ఇది జాతీయ స్థాయిలో మోడీ పాలన నేరం'అని తపన్‌సేన్ వ్యాఖ్యానించారు.

**పోరాటాలతోనే ఉక్కు ప్రవేటు పరం కాలేదు**

ఐదేళ్ల కార్మిక పోరాటాల వల్లే వైజాగ్ ఉక్కు ప్రైవేట్ పరం కాలేదన్నారు. సెయిల్‌లో 30శాతం ప్రైవేట్ జరిగిందని విశాఖ ఉక్కు కార్మికులు సమరశీలంగా పోరాడుతున్నారని అభినందించారు. కార్మికులను అణచడానికే లేబర్ కోడ్‌లు తెచ్చారని, యూనియన్‌లు లేకుండా చేయడమే కేంద్రం లక్ష్యమని, వీటిపై కార్మికులు ఎడతెరిపిలేని పోరాటాలు సాగించాలని ఈ మహాసభల్లో ఆ దిశగా




ప్రతినిధులంతా చర్చల్లో పాల్గొని ప్రజావ్యతిరేక విధానాలపై తీర్మానాలు చేసి భవిష్యత్ పోరాటాలకు సిద్ధమయ్యే కార్యాచరణ చేస్తారన్న నమ్మకం తనకు ఉందన్నారు.

## సమిష్టి గా అభివృద్ధి చేసుకుందాం.

**-జిపి పాలకమండలి**



**టి మీడియా ,జనవరి 1, ఇనుగుర్తి:**మానుకోట జిల్లాలో నూతనంగా ఏర్పడిన మండల కేంద్రం ఇనుగుర్తి ని అన్ని విధాలుగా అభివ ృద్ధి చేసుకుందామని కొత్తగా ఎన్నికైన ఇనుగుర్తి సర్పంచి తమ్మడపల్లి కుమార్ ఆధ్వర్యంలో ఉపసర్పంచి,వార్డు సభ్యులు అధికారుల వద్ద ఆకాంక్షించారు.స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్,ఎస్సై గంగారపు కరుణాకర్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్ లను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అధికారులను సన్మానించారు.ఈ సందరేగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం తో పాటు ఇనుగుర్తి అభివ ృద్ధి కోసం,సంక్షేమ పథకాలు అర్హులకు వేగంగా అందించే విధంగా సమిష్టి క ృషి చేద్దామని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్తూరి యాదగిరి, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ ప్రాంగణంలో వాహనాలరక్షణ కరువు

**-చర్యలు విషయం లో నిర్లక్ష్యం**



**టీ మీడియా,జనవరి 1,ధర్మారం:**మండల కేంద్రంలోని ధర్మారం బస్టాండ్ ప్రయాణ ప్రాంగణంలో ద్విచక్ర వాహనాల భద్రతపై తీవ్ర ఆందోళన నెలకొంది.నిత్యం వేలాది మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తున్నా నేటికీ వాహనాలకు సదుపాయాలు లేక వాహనాల చోరీ భయం వెంటాడుతోంది.నిత్యం వందలాదిమంది ప్రజలు తమ ద్విచక్రవాహనాలను ఇక్కడ నిలిపి పట్టణాలకు వెళ్తున్నప్పటికీ,వాటికి సరైనరక్షణ కరువైంది. దీంతోవాహనదారులు, ప్రయాణికులుతమవాహనాలభద్రతపైతీవ్రఆవేదనవ్యక్తంచేస్తున్నారు.చాలా సార్లు ద్వి చక్ర వాహనాలు దొంగతనంతో పాటు ఆకతాయిల ఆగడాలకు బలమవుతున్నాయి.మూడు మండలాల గ్రామాల ప్రజల రాకపోకలకు కేంద్రంగా ధర్మారం మండలం ఉంది. ధర్మారం మండలంలోని గ్రామాలతో పాటు,పక్కనే ఉన్న ఎండపల్లి,వెల్గటూర్, మండలంలోని గ్రామాల ప్రజలు సైతం తమ రోజువారీ కూలి పనులు, ఉద్యోగాలు,ఇతరఅత్యవసరాల నిమిత్తం పట్టణాలకువెళ్లడానికిధర్మారంబస్టాండ్ను ప్రధానకేంద్రంగావినియోగిస్తున్నారు.ప్రతి రోజూ వందలాది మంది ప్రయాణికులు తమద్విచక్రవాహనాలనుబస్టాండ్ ఆవరణలోనిలిపి,బస్సులలో ప్రయాణంచేస్తుంటారు. వాహనాలు నిలిపే ప్రాంతంలో ఎటువంటి భద్రతా ఏర్పాట్లు లేకపోవడం ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలరక్షణకోసంకాపలాదారులు లేరు,అలాగే పార్కింగ్ ఫీజుతోకూడినఅధీక ృతపార్కింగ్ స్థలంకూడాఅందుబాటులో లేదు.ఫలితంగా,వాహనాలు చోరీకి గురయ్యే ప్రమాదం ఉందని స్థానిక ప్రజలు,ఆయా గ్రామాల ప్రయాణికులు ఆవేదనవ్యక్తంచేస్తున్నారు.పార్కింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ప్రయాణికులకు ఎలాంటిఇబ్బందులుకలగకుండా,వారివాహనాలకు పూర్తి భద్రత కల్పించాల్సిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీ ఎస్ ఆర్ టీ సి)పై ఉందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.ద్విచక్ర వాహనాలు అపహరణకు గురయ్యేఅవకాశంఉన్నందున, అధికారులు తక్షణమే స్పందించి బస్టాండ్ ప్రాంగణంలో అధీక ృత పార్కింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు టీఎస్ఆర్టీసిఉన్నతాధికారులను కోరుతున్నారు.



## అయ్యప్ప శోభాయాత్ర

**టీ మీడియా,జనవరి 1,ఇనుగుర్తి:**మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారంలో అయ్యప్ప స్వామి శోభాయాత్ర స్వాములు గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఆంగ్ల సంవత్సర ఆరంభ రోజు గ్రామంలోని అయ్యప్ప స్వామి మాల ధారణ దీక్ష దారుల ఆధ్వర్యంలో యాత్ర నిర్వహించినట్లే ఈసారి సైతం నిర్వహించారు. స్వామివారి విగ్రహాన్ని అందంగా అలంకరించిన వాహనం పై ఉంచి ట్రాక్టర్ ద్వారా విధివీధిన విహరింప చేశారు.స్వాములుసంకీర్తనలు,భజనలు,న ృత్యాలు చేస్తూ భక్తి పారవశ్యంతో ముందు నడుస్తూ ఉండగా గ్రామస్తులు స్వాముల పాదాలకు జలాభిషేకం చేస్తూ కళ్ళకు అద్దుకున్నారు. అలంకారప్రాయుడైన అయ్యప్ప స్వామి నగుమోముతో ప్రజలను ఆశీర్వదిస్తూ ముందుకు సాగాడు.భక్తులు పూజా ద్రవ్యాలు సమర్పించుకొని స్వామివారి క ృపకు పాత్రులై పరవశించిపోయారు.కార్యక్రమంలో గురు స్వాములు బొమ్మెర సంపత్ గౌడ్,నాయిని కుమార్ యాదవ్, నరేష్ యాదవ్,గద,కత్తి,కన్నె స్వాములు బైరు వేణు గౌడ్,బానోతు నరేష్ నాయక్, కుంభం మధుకర్ కుంభం మధుకర్ రెడ్డి, భక్తి పట్ల శ్రీకాంత్,కొయ్యడి సాయిరాం,ముత్యాల నరేష్, కొత్తపల్లి మహేష్,దాసరి గిరి,వడపల్లి సాయి గౌడ్, కొండపర్తి సంతోష్,బత్తిపట్ల అశోక్,గుడాల విష? రెడ్డి, బాలాజీ,రాము,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖర్సాన్ అమరవీరుల గుర్తింపు కోసం కమిటీ



**టి మీడియా, జనవరి 1 ,రాంచీ :** ఖర్సాన్ అమరవీరుల కుటుంబాలను గుర్తించేందుకు ఒక కమిటీని నియమించనున్నట్లు జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ పేర్కొన్నారు. ఖర్సాన్ నరమేధంలో ప్రాణాలు అర్పించిన గిరిజనులకు సెరైకెలాలోని సాహిద్ స్థల్‌లో గురువారం ఆయన నివాళు లర్పించారు. ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ.. గువా పోలీస్ కాల్పుల ఘటనలో మరణించిన అమరవీరుల వలె తగిన గౌరవం కల్పించేలా ఖర్సాన్ గిరిజన అమరవీరుల కుటుంబాలను వారితో సంబంధం ఉన్న వ్యక్తులను గుర్తించేందుకు త్వరలో ఒక కమిటీని నియమించనున్నామని అన్నారు. జల్,జమీన్, జంగిల్‌తో పాటు గిరిజన కమ్యూనిటీ, వారి హక్కుల కోసం, ఆదివాసీ యోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారని చెప్పారు. గిరిజనుల ప్రయోజనాల కోసం అత్యున్నత త్యాగం చేసిన గిరిజన వీరులకు నివాళులు అర్పించేందుకు కొల్హాన్ ప్రాంతం నుండి మాత్రమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు సాహిద్ స్థల్‌కి చేరుకుంటారని అన్నారు. గిరిజన అమరవీరులను మరిచిపోలేరని, వారి జ్ఞాపకాలు ఎప్పటికీ చెరిగిపోవని, వారి త్యాగం వల్లే గిరిజనులు నేడు సంతోషంతో జీవిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం సాహిద్ స్థల్‌లో నిర్మాణ పనులు జరుగుతున్నాయని, త్వరలో ప్రజలకు అంకితం చేస్తామని అన్నారు. 1948 జనవరి 1న సెరైకెలా-ఖర్సాన్ జిల్లా (అప్పటి విభజించని బీహార్‌లో భాగం) ఒడిశాలో విలీనాన్ని వ్యతిరేకిస్తూ, తమ నీరు, అడవి మరియు భూమి ( జల్, జమీన్, జంగిల్) రక్షించడానికి ప్రత్యేక జార?ండ్ రాష్ట్రాన్ని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన వందలాది మంది గిరిజనులపై పోలీసులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం జరిగిన మొట్టమొదటి సామూహిక కాల్పుల ఘటన ఇది కావడం గమనార్హం.

## మీడియాపై మంత్రి అనుచిత వ్యాఖ్యలు



**టి మీడియా ,జనవరి 1,ఇండోర్ :** మధ్యప్రదేశ్ బిజెపి మంత్రి కైలాశ్ విజయవర్గీయ మీడియాపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఇండోర్‌లోని భగీరథ్‌పురా ప్రాంతంలో జరిగిన కలుషిత తాగునీటి ఘటనపై మీడియా ప్రశ్నలపై ఆయన విరుచుకుపడ్డారు. భగీరథ్‌పురా ఇండోర్ -1 అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. ఇటీవల ఈ ప్రాంతంలో కలుషిత నీటితో అతిసారం కారణంగా నలుగురు మరణించగా, 212మంది ఆస్పత్రి పాలయ్యారు. 50మంది డిశ్చార్జ్ అవగా, పలువురు చికిత్స పొందుతున్నారు. ఈ అంశంపై బుధవారం రాత్రి రాష్ట్రపట్టణాభివ ృద్ధి, గ ృహ నిర్మాణశాఖ మంత్రి విజయవర్గీయ మీడియా వివరణ కోరింది. భగీరథపురాకు చెందిన పలువురు రోగులు ప్రైవేట్ ఆస్పత్రులకు చెల్లించిన బిల్లులు ఎందుకు వాపసు పొందలేదని, నివాసితులకు తాగునీటి ఏర్పాట్లు ఎందుకు చేయలేకపోయారని నిలదీశారు. దీంతో ఆగ్రహించిన మంత్రి పనికిరాని ప్రశ్నలు ఎందుకు అడుగుతున్నారంటూ విలేకరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండోర్‌లో నీటికాలుష్యం కారణంగా మరణించిన వారి సంఖ్య 8 నుండి 10కి చేరిందని, బాధ్యత వహించాల్సిన బిజెపి నేత అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జితు పట్వారా పేర్కొన్నారు.

# రికార్డు స్థాయిలో తిరుమల లడ్డూల విక్రయం



**- నాణ్యత, రుచి పెరగడంపై భక్తులు హర్షం**

**టి మీడియా, జనవరి 1 ,తిరుమల:** గత ఏడాది తిరుమలలో శ్రీవారి లడ్డూ ప్రసాదాలను రికార్డు స్థాయిలో విక్రయించారు. 2024తో పోలిస్తే 2025లో 10 శాతం అదనంగా భక్తులకు లడ్డూలు విక్రయించినట్లు టీటీడీ తెలిపింది. 2024లో 12.15 కోట్ల లడ్డూలు అమ్ముడవగా ఆ సంఖ్య 2025లో 13.52 కోట్లకు చేరినట్లు తెలిపింది. గత దశాబ్దకాలంలో ఎన్నడూ లేనివిధంగా డిసెంబర్ 27న 5.13 లక్షల లడ్డూలను భక్తులు కొనుగోలు చేశారని పేర్కొంది.ఏడాదిగా ప్రతిరోజూ 4 లక్షల వరకు లడ్డూలను తయారుచేస్తున్నట్లు టీటీడీ తెలిపింది. ముఖ్యమైన రోజుల్లో 8 లక్షల నుంచి 10 లక్షల లడ్డూలు భక్తులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వెల్లడించింది. శ్రీవారి పోటులో 700 మందిసిబ్బంది2షిఫ్టుల్లోశ్రమిస్తూనియమ,నిష్ఠలతోప్రసాదాలనుతయారు చేస్తున్నట్లు తెలిపింది. ఇటీవల కాలంలో లడ్డూ నాణ్యత, రుచి పెరగడంపై భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు టీటీడీ పేర్కొంది.

**తిరుమాడ వీధుల్లో స్వర్ణ రథోత్సవం**

మరోవైపు ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని భక్తులు వైకుంఠ ద్వారం ద్వారా దర్శించుకున్నారు. 10 రోజుల పాటు కొనసాగే ఈ దర్శన భాగ్యం మంగళవారం గోవిందనామ స్మరణల మధ్య ప్రారంభమైంది. సోమవారం అర్ధరాత్రి దాటాక 12.05 గంటలకు టీటీడీ అధికారులు, అర్చకులు శ్రీవారి ఆలయం తెరచి, మూలమూర్తికి ధనుర్మాస కైంకర్యాలు పూర్తిచేశారు. అనంతరం వీవీఐపీలు, వీఐపీలకు వైకుంఠ ద్వారం మీదుగా దర్శనాలు ప్రారంభించారు. ఉదయం 7.20 గంటలకు ఈ-డిప్‌లో టోకెన్లు పొందిన భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. ఈ పర్వదినం సందరేగా తిరుమాడ వీధుల్లో స్వర? రథోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివార్లకు రథరంగ డోలోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో మహిళలు, భక్తులు రథాన్ని లాగారు.శ్రీవారి ఆలయంతో పాటు తిరుమల వ్యాప్తంగా ప్రత్యేక అలంకరణలు భక్తులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. ఆలయ మహాద్వారం నుంచి ధ్వజస్తంభం వరకు, వైకుంఠ ద్వారంలో సంప్రదాయం ఉట్టిపడేలా పలురకాల పండ్లు, సువాసనలు వెదజల్లే రంగురంగుల పుష్పాలు, పత్రాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. వైకుంఠ ప్రదక్షిణ చేసే భక్తులు దివ్యానుభూతికి లోనవుతున్నారు. తూర్పు మాడవీధిలో శ్రీరంగనాథస్వామి ఆలయ నమూనా అలంకరణ విశేషంగా ఆకట్టుకుంటోంది. టీటీడీ ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు పర్యవేక్షణలో దాత సహకారంతో దీన్ని ముస్తాబు చేశారు.సంతోషం వ్యక్తం చేస్తున్న భక్తులు: ప్రధాన ఆలయం, బయట క్యూలైన్లలో పరిస్థితిని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్యచౌదరి నిరంతరం పరిశీలించారు. మీడియాతో బీఆర్ నాయుడు మాట్లాడుతూ 'గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి భక్తులకు ఏ ఇబ్బందులూ తలెత్తకుండా అదుతే ఏర్పాట్లు చేశాం. కట్టుదిట్టమైన పర్యవేక్షణ నడుమ భక్తకోటి స్వామివారి సేవలో తరిస్తున్నారు. ఏర్పాట్లపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు' అని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు ఈసారి వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యమిచ్చామని ఈవో సింఘాల్ తెలిపారు.



## ఆస్ట్రేలియా జట్టు ప్రకటన

**టి మీడియా ,జనవరి 1,ఢిల్లీ బ్యూరో:**భారత్, శ్రీలంక వేదికగా టీ20 వరల్డ్ కప్ 2026 ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరగనుంది. దీనికి సంబంధించి బీసీసీఐ ఇప్పటికే భారత జట్టును ప్రకటించింది. తాజాగా క్రికెట్ ఆస్ట్రేలియా మిచెల్ మార్ష్ సారథ్యంలో.. 15 మంది సభ్యులతో కూడిన తమ టీమ్‌ను ప్రకటించింది. దీనికి సంబంధించి సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసింది.

**ఆస్ట్రేలియా జట్టు**

మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కానెల్లీ, పాట్ కమ్మిన్స్, టిమ్ డేవిడ్, కామెరూన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మ్యాథ్యూ కునెమన్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మ్యాథ్యూ షార్ట్, మార్కస్ స్టొయినిస్, ఆడమ్ జంపా.



## రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయండి

**టీ మీడియా, జనవరి 1 , పెబ్బేరు** : పెబ్బేరు రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని పెబ్బేరు మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ (ఎంవీఐ) వాసుదేవ రావు అన్నారు పెబ్బేరు ఎంవీఐ కార్యాలయంలో పెబ్బేరు ఎస్సై %--% 2 దివ్య రెడ్డితో కలిసి మాసోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు ఈ సందరేగా వారు మాట్లాడుతూ అతి వేగంగా వాహనాలు నడపరాదని ప్రతి ఒక్కరు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని చెప్పారు మద్యం తాగి వాహనాలు నడపకూడదని బైక్ నడిపే వారు హెల్మెట్ ధరించాలని, సెల్ ఫోన్లో మాట్లాడుతూ వాహనం తోలరాదని కారు నడిపేవారు సీటుబెల్టు పెట్టుకుంటే ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు అదేవిధ:గా ఆటోలు, మ్యాక్సి క్యాబ్లు లారీలు స్కూలు బస్సులు నడిపే వారు రహదాని భద్రతా నియమాలను ఆటించాలని వాటిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు కార్యక్రమంలో వివిధ యూనియన్ల సభ్యులు శ్రీనివాస్ గౌడ్ ఉషన్న ఆఫీసు సిబ్బంది ఉమారాణి వెంకటేష్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లు మంజూరు చేయాలని వినతి

**సర్పంచ్ సదర్ లాల్**

**టీ మీడియా ,జనవరి 1, అశ్వాపురం:** హెవీ వాటర్ ప్లాంట్ కాలనీ వద్ద పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వరావు ని అశ్వాపురం సర్పంచ్ బానోత్ సదర్ లాల్ మరియు ఉపసర్పంచ్ తుళ్లూరు ప్రకాష్ రావు పూలదండతో సత్కరించినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి అశ్వాపురం గ్రామపంచాయతీలో బాగా ఇబ్బంది ఉన్న మట్టి రోడ్లలను గుర్తించి అట్టి రోడ్లను ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ద్వారా మంజూరు చేయగలరని కోరుతూ ఈరోజు మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో నూకల లింగయ్య, తాడబోయిన వెంకటేశ్వర్లు, గాదె శ్రీను, బ్యాటరీ షాప్ వెంకన్న, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

**రోడ్ల వివరాలు:**

ప్రభుత్వ హాస్పిటల్ మూల మలుపు నుంచి గుత్తా వెంకటేశ్వర్లు ఇంటి వరకు 633 అడుగులు.ఖాజా శ్రీనివాస్ హౌస్ టూ బేతం సంగీతా రావు ఇంటి వరకు 78 అడుగులు.బొల్లం వెంకన్న ఇంటి నుంచి ప్రసాద్ ఇంటి వరకు 139 మీటర్లు. పోలోజు గోవిందమ్మ ఇంటి ముందు నుంచి రుద్ర శంకరయ్య ఇంటి వద్ద వరకు 171 మీటర్లు . కోలా రామారావు ఇంటి నుంచి చింతపల్లి కాంతయ్య ఇంటి వరకు 58 మీటర్లు .ఎస్ సి కాలనీ సాయి బాబా టెంపుల్ నుంచి నల్లగట్ల సత్యప్రకాశ్ ఇంటి వరకు 120 మీ. నాగుబండి అనిల్ ఇంటి ముందు నుంచి మేదర పాపయ్య ఇంటి వరకు 180మీ. కోడి నాగమణి ఇంటి ముందు నుంచి గూగులోత్ విజయలక్ష్మి ఇంటి వద్ద వరకు 105.5 మీ . భూక్యా చందు లాల్ ఇంటి ముందు నుంచి భూక్యా రమేశ్ ఇంటి వరకు 66 మీటర్లు .ఇలాసాగరపు రమాదేవి ఇంటి వద్ద నుంచి రోడ్డు వరకు 400 మీటర్లు .మేడిపల్లి సత్యం ఇంటి వద్ద నుంచి బాణాల ఓంకార చారి ఇంటి వద్ద వరకు 55 మీటర్లు . గుంటి నాగమణి ఇంటి నుంచి రోడ్డు వరకు 140 అడుగులు.సీఐటీయూ ఆఫీస్ నుంచి కందుల క ృషా? అర్జున్ ఇంటి వద్ద వరకు 135 మీటర్లు. ఇట్టి రోడ్లను సకాలంలో మంజూరు చేస్తానని శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చినారు. దీని పట్ల అశ్వాపురం గ్రామపంచాయతీ పాలక వర్గ సభ్యులు అందరూ హర్షం వ్యక్తం చేశారు.



## ఖమ్మంలో కత్తి తోటి ముగ్గురు పై దాడి

**టి మీడియా, జనవరి 1 , ఖమ్మం రూరల్:** రాత్రి సుమారు 12:30 గంటల సమయంలో వెంకటగిరి ఎక్స్ రోడ్ నందు ముగ్గురు వ్యక్తులు ఒక షాప్ దగ్గరికి వచ్చి తినడానికి తీసుకొని ఇక్కడ కూర్చుని తాగుతాము అనగా అతను ఒప్పుకోలేదుఈ ముగ్గురు వ్యక్తులకు మరియు షాప్ యజమాని మధ్య వాగ్వాదం జరుగుతుండగా పక్కనే ఉన్న అరటిపళ్ళ షాప్ అతను కల్పించుకొని వారితో మాట్లాడే సమయంలో ఈ ముగ్గురిలో ఒకతను అరటిపళ్ళు అమ్మే అతను పై దాడి చేయ గా అతను కోపోద్రిక్తుడై అరటి పండ్లు కోసే కత్తి తోటి ముగ్గురు పైన దాడి చేసి గాయపరిచినాడు సార్

**దెబ్బలు తగిలిన వారి వివరములు**

మణికంఠ తండ్రి రాములు 23 సంవత్సరాలు గౌడ కోట నారాయణపురం ఇతనికి చాతిలో రిబ్స్ మరియు వీపుపై దెబ్బలు తగిలినవి

తాళ్లూరి రామక ృష్ణ తండ్రి వెంకటేశ్వర్లు 32 సంవత్సరాలు కమ్మ ఇందిరమ్మ కాలనీ ఇతనికి కడుపులో బలమైన గాయమైనది

సాయి వయసు 28 సంవత్సరాలు వడ్రంగి మహాలక్ష్మి టౌన్షిప్ అందరిదీ ఖమ్మం రూరల్ మండలం ఇతనికి చేతిపై స్వల్ప గాయమైనది

రామక ృష? అనే వ్యక్తికి కడుపులో బలమైన గాయమైనది దీని వల్ల సర్జరీ జరుగుతున్నట్లు తెలుస్తుంది, ప్రస్తుతం ప్రశాంతి హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు.



## నూతన సంవత్సర కేలండర్ ఆవిష్కరించిన ఎంపీ వద్దిరాజు

**టీ మీడియా, జనవరి 1, ముదిగొండ:**బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అభిమానులు "రవి అన్న యువసేన"పేరుతో నూతన సంవత్సర -2026 కేలండర్ ను ప్రచురించారు.నూతన సంవత్సరం సందరేగా యువసేన సభ్యులు పదేళ్ల నుంచి కేలండర్ ప్రచురించి రవిచంద్ర చేత ఆవిష్కరింపజేస్తున్నారు.అలాగే,ఈ ఏడాది కూడా ప్రచురించిన కేలండర్ ను గురువారం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ఎంపీ రవిచంద్ర ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర సన్నిహితులు గుండ్లపల్లి శేషగిరిరావు,ఆకుల శ్రీనివాస్,యువసేన సభ్యులు నానబాల హరీష్,గోరీశెట్టి వినోద్,గురుజాల అరవింద్,తట్టమర్తి కిరణ్,ఇండ్ల శ్రీకాంత్,సల్లా నిరంజన్,యరగాని కిరణ్,మునుగంటి భార్గవ్,జిల్లపల్లి ఉపేందర్,డీ.గణేష్,నానబాల నరేందర్,దన్నన దుర్గాప్రసాద్,మంకెన అజయ్,షేక్ సోహెల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందరేగా నానబాల హరీష్ తదితరులు ఎంపీ వద్దిరాజును శాలువాలతో సత్కరించి,పుష్పగుఛమిచ్చారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారంతా మిఠాయిలు పంచుకుని పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



## నీటి సమస్య గురించి వినతి పత్రం

**టీ మీడియా, జనవరి 1, చిన్నంభావి:** మండలంలోని వెలటూర్ గ్రామపంచాయతీ నందు 9వ వార్డు, 10వ వార్డ్ నీటి సమస్యపై వినతి పత్రం అందజేసిన బి జె పి రాష్ట్ర నాయకులు చిన్న మల్లయ్య, ఈ సందరేగా మాట్లాడుతూ వెల్లటూరు గ్రామంలో నీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తక్షణమే సమస్యని తీర్చాలని 9, 10వ వార్డుల పరిధిలో ఉన్నటువంటి పాత బోరునుబాగుచేయించాలనిగ్రామపంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేయడం జరిగింది. అదేవిధంగా మినీ వాటర్ ట్యాంక్ కట్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నేత పెరుమాళ్ళ ప్రకాష్, జోగు మదిలెట్టి, బండారి వెంకటేష్, బోరెల్లి రవికుమార్, పి క ృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.



## నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా, జనవరి 1,చిన్నంబావి:**చిన్నంబావి మండలం బెక్కెం గ్రామం లోని పెద్దాబిల్క్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నిరుకట్టి నరసింహ, కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఉదయం వీపనగండ్ల ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మరణించాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మందడి చిదంబర్ రెడ్డి, కురుమూర్తి, కుటుంబానికి అండగా ఉంటాం అని ధైర్యం నింపుతూ పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. పలువురు కాంగ్రెస్ నాయకులు సంతాపం తెలుపుతూ నివాళులర్పించారు.



## వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా గంట వెంకట్రావు ఎన్నిక

**టీ మీడియా జనవరి 1, ముదిగొండ**

మండలంలోని వెంకటాపురం గ్రామం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా గంట వెంకట్రావుని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గుడిపూడి బుచ్చిరామయ్య మామిడి తోటలో నూతన సంవత్సరం సందరేగా కాంగ్రెస్ పార్టీ గ్రామ, మండల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు హాజరయ్యారు. ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ.... కష్టపడ్డ కార్యకర్తలకు పదవులు వస్తాయి అన్నారు. అందర్నీ సమన్వయం చేస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలన్నారు. రాబోయే ఎంపిటిసి ఎన్నికల్లో కార్యకర్తలు అభ్యర్థుల గెలుపునకు క ృషి చేయాలన్నారు. మండల కాంగ్రెస్ నాయకులు గుడిపూడి బుచ్చిరామయ్య, గ్రామ సర్పంచ్ కందుల బాలచందర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుడిపూడి ఝాన్సీ రాణి మాట్లాడారు. అనంతరం నూతనంగా ఎన్నికైన గంట వెంకట్రావు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో 15 ఏళ్లుగా పనిచేస్తున్నానని ఆ కష్టానికి దక్కిన ఫలితం గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం అన్నారు. గ్రామ అభివ ృద్ధిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు అందర్నీ కలుపుకొని ముందుకు సాగుతానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అయినాలా నర్సింహారావు, మాజీ జడ్పీటీసీ బుల్లెట్ బాబు, ప్రచార కమిటీ చైర్మన్ మట్టా రవీందర్ రెడ్డి, జోన్ ఇంచార్జ్ మల్లెల అజయ్, గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్య లో పాల్గొని నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలియజేసారు.



## నిర్వీర్యమైన నిఘా నేత్రాలు

**కెమెరాలు లేకుండా సీసీ కెమరా స్టాండ్లు**


**టీ మీడియా,జనవరి1,సింగరేణి(కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి గ్రామపంచాయతీలో ప్రజా భద్రత ద ృష్ట్యా గతంలో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాల(సీసీ కెమెరా) వ్యవస్థ ప్రస్తుతం నిర్వీర్యంగా మారింది. గ్రామంలోని ప్రధాన రహదారి కూడలిలో పలు విద్యుత్ స్తంభాలకు నిఘా నేత్రాల స్టాండ్లు ఇప్పటికీ కనిపిస్తున్నప్పటికీ, వాటిపై కెమెరాలు లేకపోవడం గమనార్హం. అప్పట్లో పోలీస్ శాఖ, వ్యాపారస్తుల సమన్వయంతో ఏర్పాటు చేసిన ఈ నిఘా నేత్రాలు(సీసీ కెమెరా)గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు ఉపయోగపడ్డాయని గ్రామస్తులు గుర్తు చేస్తున్నారు. కానీ ప్రస్తుతం వాటి నిర్వహణ లోపం కారణంగా నిఘా నేత్రాలు లేకుండా కేవలం స్టాండ్లే మిగలడంతో, వాటి ఉపయోగంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిఘా నేత్రాలు లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో పర్యవేక్షణ తగ్గిందని, భద్రతపై ఆందోళన కలుగుతోందని స్థానికులు చెబుతున్నారు. ప్రజా ప్రయోజనం ద ృష్ట్యా సంబంధిత అధికారులు స్పందించి, నిఘా నేత్రాల వ్యవస్థను పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.గ్రామ భద్రతను మరింత బలోపేతం చేయాలంటే, ఇప్పటికే ఉన్న స్టాండ్లను వినియోగంలోకి తెచ్చి, తిరిగి సిసి కెమెరాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పలువురు గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.



## ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో పెద్దపులి భయం

**టి మీడియా, జనవరి 1 ,మహబూబాబాద్:** ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో పెద్దపులి సంచారం ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేస్తోంది. పందికుంట, కొత్తగూడ అటవీ ప్రాంతాల్లో పులి కదలికలను అటవీ శాఖ అధికారులు గుర్తించారు. పందికుంట అడవుల నుంచి కొత్తగూడ అడవుల్లోకి ప్రవేశించినట్లు పాదముద్రల ఆధారంగా నిర్ధారించారు. ప్రస్తుతం కొత్తగూడ రెణ్యాతండా సమీపంలో పులి ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. అటవీ సిబ్బంది పులి కదలికలను నిరంతరం ట్రాక్ చేస్తున్నారు. ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో సాయంత్రం, రాత్రి, ఉదయం వేళల్లో ఒంటరిగా వెళ్లవద్దని సూచిస్తున్నారు.

## న్యూ ఇయర్ వేడుకలు



**టీ మీడియా, జనవరి1,చిన్నంబావి**:మండల కేంద్రం లోని రత్నగిరి కాలని లో పాస్టర్ యాకోబు ఆహ్వానం మేరకు నూతన సంవత్సర %ఆ% క్రిస్మస్ వేడుకలో మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్, పాల్గొన్నారు. రత్నగిరి కాలని లోని చర్చి లో ప్రార్థన లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు నూతన సంవత్సరం లో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో గ్రామ మాజీ ఉప సర్పంచ్ మునిస్వామి, స్వామి, రామక ృష?, వేణు, మధు, వంశీ, కిరణ్, తదితరులు, పాల్గొన్నారు.

# పాత వాహనాలు ఉంటే తీసేస్తారు



- జీహెచ్ఎంసీ శానిటేషన్ డ్రైవ్

**టి మీడియా, జనవరి 1 , హైదరాబాద్ బ్యూరో :** బృహత్ నగరంలో సుపరిపాలన సాధ్యం కావాలంటే హైదరాబాద్? నగర ప్రజలంతా భాగస్వామ్యం కావాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర?న్ పిలుపునిచ్చారు. ఇటీవల జీహెచ్ఎంసీలో 27 మున్సిపాల్టీలతో విలీనంతో 300 వార్డులు, 60 సర్కిళ్లు, 12 జోన్లుగా జీహెచ్ఎంసీ విస్తరించింది. ఈ నేపథ్యంలో 2026లో నూరు శాతం పరిశుభ్రతే లక్ష్యంగా పనిచేయనున్నట్లు ఆర్వీ కర?న్ వెల్లడించారు. 2025లో జీహెచ్ఎంసీ సాధించిన పురోగతి, అభివృద్ధి పనులను వివరించారు. హైదరాబాద్ మహానగరాన్ని పరిశుభ్రంగా ఉంచడమే ప్రథమ కర్తవ్యమని, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర?న్ తెలిపారు. 2026లో పరిశుభ్రతలో నగరాన్ని అగ్రస్థానంలో నిలబట్టే ప్రణాళికలతో ముందుకెళ్తున్నట్లు వెల్లడించారు. 2025 స్వచ్ఛ సర్వేక్షన్ లో జాతీయ స్థాయిలో జీహెచ్ఎంసీ ఆరో ర్యాంకు సాధించిందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 650 చదరపు కిలోమీటర్ల నుంచి దాదాపు 2 వేల కిలోమీటర్ల వరకు విస్తరించిన నేపథ్యంలో సీఎం ఆదేశాల మేరకు పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రత్యేకంగా డీఈఈలు, ఏఈలను నియమించి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. చెత్త ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రాల్లో జవహర్ నగర్ వద్ద 24 మెగావాట్ల ప్లాంట్ తో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నామన్నారు. చెత్త నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. 2025లో 10,752 చలాన్లు విధించగా రూ.2.34 కోట్ల జరిమానాలు జీహెచ్ఎంసీకి వచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం చేపట్టిన శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ 30 రోజులు కొనసాగుతుందని, చెత్త తొలగింపే కాకుండా ఇళ్ల ముందు నిలిపి ఉంచున్న పాత వాహనాలను కూడా తొలగిస్తామనిస్పష్టం చేసారు. ఆరోగ్యకరమైన నగరాన్ని దృష్టిలో పెట్టుకొని ఆహార భద్రత తనిఖీలను ముమ్మరం చేసినట్లు కర?న్ పేర్కొన్నారు. 9,656 చోట్ల తనిఖీలు చేసి 1,368 మందికి నోటీసులు జారీ చేశామని, 65 చోట్ల ఆహార భద్రత నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ.14.84 లక్షల జరిమానా విధించామని తెలిపారు. 123 అవగాహన కార్యక్రమాలతోపాటు 145 శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. కేపీహెచ్?బీ కాలనీలో ఫుడ్ టెస్టిల్ ల్యాబరెటరీ కోసం రూ.5 కోట్ల మంజూరుకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.3 వేల కోట్ల ఆస్తి పన్ను వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. 2025 ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు రూ.1,512 కోట్ల ఆస్తి పన్ను వసూలైందని, 2024-25 కంటే 8 శాతం పెరిగిందన్నారు. ఇటీవల విలీనమైన మున్సిపాల్టీల పరిధిలో మరో 800 కోట్ల ఆస్తి పన్ను వసూలవుతుందని అంచనా వేశారు. జీఐఎస్ సర్వే ద్వారా 14 లక్షల ప్రాపర్టీలను సర్వే చేసినట్లు పేర్కొన్నారు. అందులో లక్ష మంది కట్టాల్సిన ఆస్తి పన్ను కంటే తక్కువగా కడుతున్నట్లు గుర్తించామన్నారు. నగర పౌరులు తమ ఆస్తి పన్నును నేరుగా ఆన్ లైన్?లోనే చెల్లించవచ్చన్నారు. హైదరాబాద్?లో రవాణా సదుపాయాన్ని మరింత మెరుగుపర్చేందుకు పెండింగ్?లో ఉన్న ఫ్లైఓవర్లను ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామని, హెచ్?సీటీ ప్రాజెక్టు కింద చేపట్టిన 32 ప్రాజెక్టులకు త్వరలోనే ప్రారంభిస్తామని ఆర్వీ కర?న్ ప్రకటించారు. రహదారులు దెబ్బతిన్న ప్రాంతాల్లో 23091 గుంతలను పూడ్చామని, 1122 చోట్ల మరమ్మతులు చేసి వాహనదారులకు ఇబ్బందిలేకుండా చూశామని కర?న్పేర్కొన్నారు. హైదరాబాద్?ను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు పౌరులంతా తమ బాధ్యతగా సహకరించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర?న్ కోరారు. తమ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం సహా ఇతర సమస్యలేవైనా ఉంటే జీహెచ్ఎంసీ ఫిర్యాదు చేయాలని సూచించారు.

# న్యూ ఇయర్ కిక్కే కిక్కు



**టి మీడియా, జనవరి 1 , హైదరాబాద్ బ్యూరో :** నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మద్యం ప్రియులు ఎక్కడా తగ్గేదేలే అన్నట్లు ఫుల్?గా తాగేశారు. డిసెంబర్ 31న రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ స్థాయిలో అమ్మకాలు జరిగాయి. మద్యం ఏరులై పారింది. మధ్యాహ్నం నుంచే మందుబాబులు దుకాణాల వద్ద బారులు తీరారు. గతేడాది కంటే అధికంగా లిక్కర్? అమ్మకాలు జరిగాయి. ఈ ఆరు రోజుల్లోనే ఏకంగా రూ.1350 కోట్ల విలువైన మద్యం తాగేశారు. గత ఏడాది కంటే ఈ ఏడాది మద్యం సేల్స్ పెరిగాయి. 2025 చివరి రోజు 736 కోట్ల రూపాయల అమ్మకాలు జరిగాయి. కొన్నిచోట్ల మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డ ఘటనలు చోటుచేసుకున్నాయి.

**ఆరు రోజుల్లో రూ.1350 కోట్ల విలువైన**

కొత్త సంవత్సరం రాష్ట్ర ఖజానాకు కిక్కిచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కనివినీ ఎరగని రీతిలో రికార్డు స్థాయిలో అమ్మకాలు జరిగాయి. ఆరు రోజుల్లోనే రూ.1,350 కోట్ల విలువైన మద్యం తాగేశారు. గత మూడు రోజుల్లోనే వెయ్యి కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగినట్లు ఆబ్కారీ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. మూడు రోజుల్లో 8.30 లక్షల లిక్కర్ కేసులు, 7.78 లక్షల బీర్ల కేసులు విక్రయించారు. నూతన సంవత్సరం సందర్భంగా వైన్? షాప్?ల వద్ద జోరుగా మద్యం అమ్మకాలు జరిగాయి. గతం కంటే ఎక్కువగా మద్యం అమ్మకాలు జరిగినట్లు ఆబ్కారీ శాఖ వర్గాలు చెబుతున్నాయి. పలుచోట్ల రెట్టింపు స్థాయిలో అమ్మకాలు జరిగాయి. వైన్? షాప్?ల వద్ద మందుబాబుల రద్దీ కనిపించింది. గతేడాది ఒక్క డిసెంబర్ నెలలోనే రూ.3,805 కోట్లు విలువైన 38.07లక్షల కేసుల లిక్కర్, 45.09లక్షల కేసులు బీర్లు అమ్ముడు పోయినట్లు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి.

**2,731 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు**

న్యూ ఇయర్ సంబరాలు అంబరాన్నంటిన వేళ శాంతి భద్రతల పరిరక్షణపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. తాగి వాహనాలు నడుపుతున్న వారి కోసం హైదరాబాద్ వ్యాప్తంగా విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. పోలీసులను దూరం నుంచే చూసి పలువురు వెనక్కి తిరిగి పారిపోగా పలువురు మందు బాబులు చిక్కినట్లు పోలీసులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి వాహనం నడిపిన వారిపై కేసులు నమోదు చేశారు. 3 కమిషనరేట్ల పరిధిలో 2,731 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్? కమిషనరేట్ పరిధిలో 1,198, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 928, రాచకొండ కమిషనరేట్ పరిధిలో 605 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదైనట్లుగా పోలీసులు వివరించారు.

**అంబరాన్నంటిన న్యూ ఇయర్ వేడుకలు**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. ఎటు చూసినా హ్యాపీ న్యూ ఇయర్? అంటూ 2026కు స్వాగతం పలుకుతూ యువత చేసిన సందడే కనిపించింది. న్యూ ఇయర్ సెలబ్రెషన్స్? పేరిట హైదరాబాద్? నగరంలో పెద్ద ఎత్తున ఈవెంట్స్? జరిగాయి. పబ్, క్లబ్?లలో యువత ఆటపాటలతో చిందులేస్తున్నారు. కొంతమంది ఫ్యామిలీతో సంతోషంగా కేక్? కటింగ్? చేశారు. హుషారుగా పాటలు పాడుతూ గడుపారు. టపాకాయలు పేలుస్తూ న్యూ ఇయర్?ను ఆస్వాదిస్తున్నారు. రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రైజింగ్ విజన్? 2047 లక్ష్య సాధన దిశగా ఈ ఏడాదిలో ప్రభుత్వం మరింత ముందుకు సాగుతుందని వివరించారు. రైతులు, మహిళలు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని, కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబం తాము ఆశించిన ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కోరారు.

# గుడిసె వెనుక గుప్పుమన్న గంజాయి

**టి మీడియా, జనవరి 1 , రంగారెడ్డి :** రాజేంద్రనగర్‌లో మత్తు బాగోతం వెలుగుచూసింది. నగర శివారులోని కిస్మత్‌పూర్ ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న గంజాయి సాగును పోలీసులు గుర్తించారు. పైకి చూస్తే అది ఓ సాధారణ తోటలా కనిపించినా.. లోపల మాత్రం నికార్సయిన సాగు జరుగుతుండటం స్థానికులను షాక్‌కు గురిచేసింది. ఈ ఘటనలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాజేందర్ అనే యువకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రాథమిక విచారణలో కీలక విషయాలు బయటపడ్డాయి. రాజేందర్ తానే స్వయంగా గంజాయి మొక్కలను సాగు చేస్తూ.. స్థానిక యువకులకు వాటిని సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. గంజాయి సాగును కప్పిపుచ్చేందుకు ఆయుర్వేదిక్ మెడిసిన్‌ల విక్రయాల ముసుగును రాజేందర్ వాడుకున్నాడు. ఔషధ మొక్కల పేరుతో గంజాయి మొక్కలను పెంచుతూ.. ఎవరికి అనుమానం రాకుండా చూసుకున్నాడు. కానీ ఇటీవల పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం అతని గుట్టును రట్టు చేసింది. స్పాట్‌కి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు మొక్కలను స్వాధీనం చేసుకుని.. రాజేందర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరైనా ప్రమేయం ఉందా? ఎంతకాలంగా ఈ అక్రమ సాగు కొనసాగుతోంది?



అన్న కోణాల్లో పోలీసులు లోతైన దర్యాప్తు చేపట్టారు. నగర శివారుల్లోనూ, నివాస ప్రాంతాలకు సమీపంలోనూ గంజాయి సాగు జరుగుతుండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. మత్తు పదార్థాలపై పోలీసుల నిఘా మరింత కఠినంగా కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# ఫాస్ట్‌ఫుడ్ తిని యువతి మృతి

- పురుగు మెదడులోకి చేరడమే కారణమట

**టి మీడియా, జనవరి 1 , హైదరాబాద్ బ్యూరో:** ఉత్తర్?ప్రదేశ్? అమ్రోహా జిల్లాలో ఒక దిగ్భ్రాంతికరమైన ఘటన వెలుగులోకి వచ్చింది. నీట్?కు సిద్ధమవుతున్న 18 ఏళ్ల విద్యార్థిని ఫాస్ట్?ఫుడ్ తిని మరణించింది. దిల్లీలోని రామ్?మనోహర్ లోహియా ఆసుపత్రిలో చేరిన ఆ విద్యార్థిని బ్రెయిన్ ట్యూమర్?తో చనిపోయింది. ఆమె మెదడులోకి క్యాబేజీలో ఉండే పురుగు ప్రవేశించడం వల్లే చనిపోయిందని వైద్యులు తెలిపారు.



**పోలీసుల చెప్పిన వివరాల ప్రకారం**

మండి ధనౌరా పోలీస్ స్టేషన్ పరిధిలోని చుచైలా కలాన్ గ్రామానికి చెందిన నదీమ్ అహ్మద్ ఒక రైతు. నదీమ్ పెద్ద కుమార్తె ఇల్మా (18) ఒక ప్రైవేట్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతూ నీట్?కు కూడా సిద్ధమవుతోంది. అయితే, ఇల్మాకు నెల రోజుల క్రితం టైఫాయిడ్ సోకింది. అప్పటి నుంచి ఆమె ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తోంది. ఆ తర్వాత ఇల్మా ఆరోగ్యం క్షీణించడంతో నోయిడాలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. సిటీ స్కాన్, ఎంఆర్?ఐ పరీక్షలు చేయగా బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లు గుర్తించారు. దీంతో చికిత్స అందించగా కొన్ని రోజులకి ఆరోగ్యం మెరుగుపడింది. కానీ అకస్మాత్తుగా ఆరోగ్యం క్షీణించింది. దీంతో ఆమె ఆరోగ్యం మరోసారి క్షీణించడంతో డిసెంబర్ 22న దిల్లీలోని రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. మొదట 7-8 ట్యూమర్లు కనిపించగా, ఆ తర్వాత పరీక్షించగా గడ్డల సంఖ్య 25కి పెరిగింది. ఫలితంగా అక్కడి వైద్యులు మెదడుకు ఆపరేషన్ చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, డిసెంబర్ 29న ఇల్మా మరణించారు. అయితే, దీనికి కారణం ఫాస్ట్?ఫుడ్ తినడం వల్ల క్యాబేజీ ద్వారా ఆమె శరీరంలోకి పురుగులు ప్రవేశించడమేనని తేలింది. ఈ పురుగు వల్ల ఆమె మెదడులో 25 ట్యూమర్లు ఏర్పడ్డాయని డాక్టర్ తనకు చెప్పినట్లు విద్యార్థిని తండ్రి తెలిపారు.

**ఫాస్ట్ ఫుడ్ తినడం వల్ల మరో విద్యార్థి మృతి**

అంతకుముందు ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహాలోని ఆఫేన్ మొహల్లాకు చెందిన 11వ తరగతి విద్యార్థిని అహానా కూడా ఫాస్ట్ ఫుడ్ తినడం వల్ల చనిపోయింది. ఫాస్ట్ ఫుడ్ తినడం వల్ల ఆమె ప్రేగులు దెబ్బతిన్నాయని దిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రి వైద్యులు చెప్పారు. ఆమె జీర?వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడంతో, ఆమెకు ఆపరేషన్ చేసినా ప్రాణాలను కాపాడలేమని డాక్టర్ తెలిపారు.

**ఇదీ జరిగింది**

అహానాకి జంక్? ఫుడ్? తినడమంటే చాలా ఇష్టం. తరచుగా మార్కెట్ నుంచి ఆర్డర్ చేసేది. నవంబర్ 28న తీవ్రమైన కడుపు నొప్పి రావడంతో ఆమె కుటుంబం అమ్రోహాలోని ఒక ఆసుపత్రికి తీసుకెళ్లింది. అయితే, ఆమె పరిస్థితి మెరుగుపడకపోవడంతో మొరాదాబాద్‌లోని మరో ఆసుపత్రికి తరలించారు. కాగా మొరాదాబాద్‌లో వైద్య పరీక్షలు నిర్వహించగా, ఆమె పేగులు దెబ్బతిని ఆమె కడుపులో ద్రవం పేరుకుపోయిందని తేలింది. చికిత్స చేసి ఆమె కడుపు నుంచి దాదాపు ఏడు లీటర్ల ద్రవాన్ని తొలగించారు. అయినా ఆమె పరిస్థితి మెరుగుపడకపోవడంతో మెరుగైన చికిత్స కోసం దిల్లీకి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స అందుతున్న సమయంలో మరణించింది. ఫాస్ట్ ఫుడ్ అధికంగా తీసుకోవడం వల్ల ప్రాణాలు కోల్పోయిందని వైద్యులు తెటలిపారు.

# పెరిగిన సిలిండర్ ధర

**టి మీడియా, జనవరి 1 , న్యూఢిల్లీ:** న్యూ ఇయర్ వేళ దేశ ప్రజలకు కేంద్రం షాక్ ఇచ్చింది. వాణిజ్య ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధర పెంచుతూ నిర?యం తీసుకుంది. చమురు మార్కెటింగ్ కంపెనీలు జనవరి 1వ తేదీ నుండి 19 కిలోల వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్ ధరను రూ. 111 వరకుపెంచడంతో2026సంవత్సరంభారతదేశవ్యాప్తంగా వాణిజ్య ఎల్‌పీజీ వినియోగదారులకు షాక్ తగిలింది. సవరించిన ధరలు హొటళ్ళు, రెస్టారెంట్లు, తినుబండారాలు, ఇతర వ్యాపార సంస్థలు ఉపయోగించే వాణిజ్య సిలిండర్లకు వర్తిస్తాయి. అయితే 14 కిలోల దేశీయ ఎల్‌పీజీ సిలిండర్ల ధరలు దేశవ్యాప్తంగా మారలేదు, గృహ వినియోగదారులకు ఉపశమనం కలిగిస్తున్నాయి. సవరించిన ధరల విధానం ప్రకారం, 19 కిలోల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరను రూ. 111 పెంచి, దేశవ్యాప్తంగా అమలు చేశారు. దీంతో 19 కేజీల ఎల్పీజీ వాణిజ్య గ్యాస్ సిలిండర్ రూ. 1,691కి చేరింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వంటి ప్రభుత్వ యాజమాన్యంలోని చమురు మార్కెటింగ్ కంపెనీలు ప్రతి నెలా మొదటి రోజున ఎల్‌పీజీ ధరలను సమీక్షించి, సవరిస్తాయని అధికారులు తెలిపారు. అంతర్జాతీయ ముడి చమురు ధోరణులు, దేశీయ




ఉత్పత్తి, రవాణా ఖర్చులు, విదేశీ మారకపు హెచ్చుతగ్గులు, ఇతర మార్కెట్ సంబంధిత అంశాలను పరిగణనలోకి తీసుకొని ధరల విధానం అమలు చేయబడుతుంది. రోజువారీ కార్యకలాపాలకు వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్లపై ఎక్కువగా ఆధారపడిన ఆతిథ్య, సేవా రంగాలపై ఈ పెరుగుదల ద్రవ్యోల్బణ ఒత్తిడిని పెంచుతుందని భావిస్తున్నారు. అధిక ఇంధన ఖర్చులు రాబోయే వారాల్లో ధరలను, లాభాల మార్జిన్‌లను ప్రభావితం చేస్తాయని రెస్టారెంట్ యజమానులు, చిన్న వ్యాపార నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి విరుద్ధంగా, దేశవ్యాప్తంగా 14 కిలోల గృహ వంట గ్యాస్సిలిండర్లధరలుమారకుండాఉండటంతో,గృహవినియోగదారులు తక్షణ భారం నుండి తప్పించుకున్నారు. పెరుగుతున్న ఇంధన ఖర్చుల నుండి సాధారణ కుటుంబాలను రక్షించే ప్రయత్నాన్ని ఈ నిర?యం ప్రతిబింబిస్తుందని అధికారులు తెలిపారు. సవరించిన ఎల్‌పీజీ ధరలు జనవరి 1, 2026 నుండి తక్షణమే అమల్లోకి వచ్చాయి.

## ఓటర్ల జాబితా సిద్ధం : కమిషనర్ శ్రీకాంత్

**టి మీడియా, జనవరి 1 , ఇల్లందు**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీచేసిన నిబంధనల ప్రకారం ఇల్లందు మున్సిపాలిటీ ఓటర్ల జాబితా సిద్ధమైనట్లు కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మొత్తం 24 వార్డులు ఉన్నాయి. ఇందులో మహిళా ఓటర్లు 17,523 పురుషులు 16,250. మొత్తం మున్సిపాలిటీలోని ఓటర్ల సంఖ్య 33,777 వేలు ఉన్నట్లు తెలిపారు. ఓటర్ల జాబితా మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉందని కార్యాలయ సమయాల్లో ప్రజలు వెరిఫై చేసుకోవచ్చని తెలిపారు. ఓటర్ల జాబితాలో అభ్యంతరాలుంటే తమ దృష్టికి తేవచ్చని తెలిపారు. అన్ని రకాల దావాలు అభ్యంతరాలు నిబంధనలను పరిశీలన అనంతరం ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం జాబితా ప్రచురించబడుతుందని తెలిపారు.



## బాధ్యతతో పనిచేయాలి

**టి మీడియా, జనవరి 1 , ఇల్లందు**

పదోన్నతి పొందిన ఉద్యోగులు మరింత బాధ్యతతో పనిచేసి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని జీఎం వి.కృష్ణయ్య అన్నారు. ఏరియాలో పనిచేస్తున్న ఎన్సిడబ్ల్యూఏ ఉద్యోగులకు తేది జనవరి 2026 నాటికి అర్హత కలిగిన వారికి సర్వీస్ లింకుడు ప్రమోషన్స్-12, సర్వీస్ లింక్డ్ ఇంక్రిమెంట్- 4 ఇవ్వడం జరిగినది. ఇందులో భాగంగా మొత్తం 18 మంది ఉద్యోగులు అర్హత కలిగి ఉన్నారు. వారికి గురువారం జియం ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సర్వీస్ లింకుడు ప్రమోషన్స్, సర్వీస్ లింక్డ్ ఇంక్రిమెంట్‌లు అందజేస్తున్నామని అందులో భాగంగా ఉద్యోగులకు ఉత్తర్వులు అందజేశామని, అలాగే వీరికి రావాల్సిన ప్రయోజనాలను జనవరి నెల జీతం నుండి అందుతాయన్నారు. ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు కలగడం సంస్థ పురోగతికి దోహదపడుతుందని తెలిపారు. తమ విధుల నందు నైపుణ్యాన్ని పెంచుకోవాలని, అలాగే రక్షణను దృష్టిలో ఉంచుకొని పని చేయాలని సంస్థకు మంచి పేరు తీసుకుని రావాలని తెలిపారు. అలాగే ఉత్తర్వులు అందుకున్న ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ టు జి.యం. రామస్వామి, ఏరియా ఇంజనేర్ ఆఫీసర్ నరసింహ రాజు, సేఫ్టీ అధికారి సి.ఆర్. భాను ప్రసాద్ రావు, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, జే.కే.పి.ఓ జాకీర్ హుస్సేన్, డిజియం ఐ ఈ డి ప్రభాకర్, డీజీఎం (సివిల్) రవి కుమార్, డీజీఎం(ఎఫ్ &ఏ) నాగలక్ష్మి, ఏరియా సర్వే అధికారి రామమూర్తి, గుర్తింపు సంఘం పిట్ లచ్చిరాం, ప్రాతినిధ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ జె.వెంకటేశ్వర్లు ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

**6న లక్కీ వాహనాల డ్రా**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని కోయగూడెంలో -2 డబ్ల్యూడి నాన్ ఏసీ హార్డ్ టాప్ జీపు అద్దె వాహనల కోసం దరఖాస్తు చేసుకున్నవారు జనవరి 6వ తేదీన సా.04.00 గంటలకు జి.యం కార్యాలయంలో లక్కీ డ్రా నిర్వహించడం జరుగుతుందని, ఏరియా జియం వి.కృష్ణయ్య తెలిపారు. ప్రకటన ద్వారా టెండర్లు వేసిన వారి సమక్షంలోనే లక్కీ డ్రా నిర్వహించి టెండర్ దారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. టెండర్లు వేసిన అభ్యర్థులందరూ సకాలంలో లక్కీ డ్రా నిర్వహణలో హాజరు కావాలని జియం వి.కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## రూ.85 వేల కోట్లకు

రూ.85 వేల కోట్లవుతుందని తాజాగా నీటిపారుదలశాఖ ఓ అంచనాకు వచ్చింది. మిగిలిన పనులను నిరీ?త గడువులోగా పూర్తి చేయకపోతే ప్రాజెక్టు వ్యయం రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

**లిఫ్టుల్లో సగం వరకే పంపులు, మోటార్లు**

శ్రీశైలం రిజర్వాయర్ నుంచి నీటిని ఎత్తిపోసి కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ వరకు పనులు పూర్తి చేసి 12.3 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించడం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. దీనిలో భాగంగా ప్రధాన పనులను 21 ప్యాకేజీలుగా విభజించారు. ఇందులో లిఫ్టులు, రిజర్వాయర్లు, ప్రధాన కాలువ మార్గంలో వచ్చే సొరంగాలు సైతం ఉన్నాయి. మొత్తం పనులను 21 ప్యాకేజీలుగా విభజించినా, ఉద్దండాపూర్ వరకు 18 ప్యాకేజీల పనులకు టెక్నికల్ అనుమతి ఇచ్చి టెండర్లు ఖరారు చేసి పనులు చేపట్టారు. లిఫ్టుల్లో సగం వరకు మాత్రమే పంపులు, మోటార్లను బిగించారు. మిగిలినవి అమర్చాల్సిన అవసరం ఉంది. రిజర్వాయర్లు, ప్రధాన కాలువ పనుల్లో ఎక్కువ భాగమే పూర్తయ్యాయి. 2023 డిసెంబరు వరకు రూ.26,472 కోట్లు ఖర్చు చేయగా, గత రెండేళ్లలో కాంగ్రెస్? ప్రభుత్వం రూ.5,595 కోట్లు కలిపి ఇప్పటివరకు రూ.32,067 కోట్లు వెచ్చించారు.

**ఇంకా ప్రారంభం కాని డిస్ట్రిబ్యూటరీల పనులు**

2016లో ఒప్పందం చేసుకున్న ప్యాకేజీల్లోనూ ఇంకా చాలా పనులు చేయాల్సిన ప్రాధాన్యత ఉంది. 18వ ప్యాకేజీలో రూ.2,665.64 కోట్లకు ఒప్పందం జరగ్గా ఇప్పటివరకు చేసిన ఖర్చు రూ.1,527 కోట్లుగానే ఉంది. పలు ప్యాకేజీల్లో 25 శాతం పనులకు ఇంకా ఖర్చు చేయాల్సి ఉంది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు డిస్ట్రిబ్యూటరీల టెండర్లు ఖరారు చేసినా ఇంకా వాటి పనులు ప్రారంభించలేదు. వీటిని అధికారికంగా అటు రద్దు కూడా చేయలేదు. ఈ పనులన్నీ 2015-16 నాటి ధరల ప్రకారం ఒప్పందం కుదుర్చుకున్నవే. 2023లో అంచనాలను సవరించినపుడు కూడా ఈ ధరల్లో మార్పు చేయలేదని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఉద్దండాపూర్ నుంచి కేపీ లక్ష్మీదేవిపల్లి వరకు తాజా అంచనాలతో పనులు చేపట్టాల్సి ఉంది. పెరిగిన ధరలు చెల్లించే నిబంధన ఉన్నందున ఈ అదనపు మొత్తమే సుమారు రూ.10 వేల కోట్ల వరకు ఉంటుందని అధికారుల అంచనా.

**కేవలం భూసేకరణకే రూ.7 వేల కోట్లు**

ఉద్దండాపూర్ నుంచి కేపీ లక్ష్మీదేవిపల్లి వరకు ప్రధాన కాలువ పనులు, రిజర్వాయర్ నిర్మాణానికి 3,500 ఎకరాలు భూమిని సేకరించాల్సి ఉంటుంది. ఆయకట్టుకు నీటిని సరఫరా చేసే డిస్ట్రిబ్యూటరీలు, వీటి అనుబంధ పనులకు 30 వేల ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉంటుంది. ఇలా భూసేకరణకే రూ.7 వేల కోట్లు అవసరమని నిపుణుల అంచనా. ప్రాజెక్టు వ్యయ అంచనాను రూ.55,086 కోట్లకు సవరించినపుడు భూసేకరణ, పునరావాసానికి రూ.3,100 కోట్లుగా చూపించారు. ఇందులో రూ.1,800 కోట్లు భూమిని సేకరించడానికి, రూ.900 కోట్లు పునరావాసం కల్పించడానికి ఖర్చు చేశారు. అంచనాలో పేర్కొన్న మొత్తంలో రూ.400 కోట్లు మాత్రమే మిగిలి ఉన్నాయని 19, 20, 21 ప్యాకేజీలకు, డిస్ట్రిబ్యూటరీల పనులకు అవసరమైన 33,500 ఎకరాల భూమికి ప్రస్తుతమున్న మార్కెట్ ధర, రైతుల డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకొని చెల్లించాల్సి ఉంటుందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

**డిస్ట్రిబ్యూటరీలు, కాలువలకు రూ.15 వేల కోట్లు**

డిస్ట్రిబ్యూటరీలు, ఉప కాలువలు, పిల్ల కాలువల వ్యయానికి రూ.1,107 కోట్లు ప్రతిపాదించారు. వారబందీ పద్ధతిలో ఆయకట్టుకు నీటిని సరఫరా చేసేలా గతంలో ప్రతిపాదించారని, అది ఆచరణలో ఇప్పుడు సాధ్యం కాదని, తాజా అంచనాల ప్రకారం 12.3 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీటిని సరఫరా చేసేలా పూర్తిస్థాయిలో పనులు చేయడానికి రూ.15 వేల కోట్లకు పైగా అవసరం ఉంటుందని, ఈ పనులతో పాటు భూసేకరణ కలిపి రూ.22 వేల కోట్ల వరకు డబ్బు ఖర్చు కావచ్చున్నది తాజా అంచనా అని పాలమూరు ప్రాజెక్టు వర్గాలు పేర్కొన్నాయి. భూసేకరణ, డిస్ట్రిబ్యూటరీలు, ఉప కాలువలు, పిల్ల కాలువల నిర్మాణం, పెరిగిన ధరల వర్తింపునకు గత అంచనాలో కేటాయించిన మొత్తం మినహాయిస్తే రూ.29 వేల కోట్లకు పైగా అవసరమని, మొత్తమ్మీద ఈ ప్రాజెక్టు తాజా అంచనా వ్యయం సుమారు రూ.85 వేల కోట్లకు చేరిందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## తెలంగాణలో పొగమంచు

**గురువారం ఉష్ణోగ్రతలు**

కనిష' ఉష్ణోగ్రత ఆదిలాబాద్? జిల్లాలో 11.2 డిగ్రీలుగా నమోదైంది. ఈరోజు ఎక్కడా కూడా సింగిల్? డిజిట్? నంబర్? ఉషో?గ్రతలు లేవు. సిటీలో అయితే పరీక్షించిన దాని ప్రకారం 18 డిగ్రీల వరకు కూడా ఉషో?గ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్ నగర శివారు ప్రాంతాలైన పటాన్?చెరు, రాజేంద్రనగర్? వంటి వాటిలో తక్కువగా 8,7 డిగ్రీలు చూశాం. అయితే అక్కడా 12, 13 డిగ్రీల వరకు టెంపరేచర్? ఉంది" - శ్రీనివాస్ రావు, హైదరాబాద్? వాతావరణ కేంద్రం అధికారితెలంగాణ వ్యాప్తంగా చూస్తే 4 నుంచి 5 డిగ్రీల వరకు కనిష' ఉషో?గ్రతలు పెరిగాయని, ఉషో?గ్రతలు పెరగటం మూలంగా ఇప్పుడు మనం ఇంచుమించు సాధారణ స్థితికి చేరుకున్నట్లు తెలిపారు. రాబోయే రెండు నుంచి మూడు రోజుల పాటు ఈ కనిష' ఉషో?గ్రతలు సాధారణంగానే ఉండే అవకాశం ఉందన్నారు. నాలుగు రోజుల అనంతరం గాలుల స్థితి మారి ఉత్తర గాలులు స్టార్ట్ అవుతాయని, దీని కారణంగా ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాలో టెంపరేచర్? తగ్గే అవకాశం కూడా కనబడుతోందని పేర్కొన్నారు.

## న్యూఇయర్

ప్రాణాలు కోల్పోయాడు. విద్యార్థి తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లా చిల్పూర్ మండలం మల్కాపూర్‌కు చెందిన తోకల హృతిక్ రెడ్డి గా గుర్తించారు. అతను ఉన్నత చదువుల కోసం జర్మనీ వెళ్లినట్లు తెలిసింది. హృతిక్ నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం సంభవించడంతో.. ప్రమాదం నుంచి తప్పించుకునే క్రమంలో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ చికిత్స పొందుతూ విద్యార్థి మృతి చెందాడు. హృతిక్ రెడ్డి మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.